ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :114 బుధవారం ఫిబ్రవరి 18 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# ఆస్తుల విలువను బట్టి వసూళ్ల దందాకు తెర లేపుతున్న... మహబూబాబాద్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

**మహబూబాబాద్ జిల్లా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అంతులేని అవినీతి. దందా రాజ్యమేలుతుంది,? అమ్యామ్యాల మత్తులో కురుకుపోయిన మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్...డాక్యుమెంట్ పరిశీలనతో పనిలేదు డాక్యుమెంట్ తెచ్చింది కస్టమరా? లేక ఏజెంటా? అనేదే ముఖ్యంలిమహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ కు అవినీతి అక్రమాలకు మహబూబాబాద్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కేరాఫ్ గా మారిందని పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే వారు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.**







(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం)//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కథనంలో భాగంగా: రియల్ ఎస్టేట్ రంగాన్ని అదునుగా చేసుకుని అమ్యామ్యాల మత్తులో మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ దందా కొనసాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.రిజిస్ట్రేషన్ల విషయంలో అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని బహిరంగంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కార్యాలయంలో డాక్యుమెంట్ పరిశీలనతో పనిలేదు డాక్యుమెంట్ తెచ్చింది కస్టమరా? లేక ఏజెంటా? అనేదే ప్రాధాన్యతగా సబ్ రిజిస్ట్రార్ పని చేస్తున్నారని విమర్శలు వినిపిసస్తున్నాయి.అదే విధంగా వారిచ్చే నోట్ల కట్టని బట్టి ఆ ఫైల్ డాక్యుమెంట్స్ లేకపోతే వాటికీ తగిన సలహాలు ఇచ్చి బాధితులతో తెప్పించేది పోయి వారే ఏజెంట్ ద్వారా డాక్యుమెంట్స్ సృష్టిస్తున్నారని విశ్వసనీయ సమాచారం ....ఉన్నతాది ,కారుల ఉదాసీన వైఖరి కారణమా ?మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగే అవకత వకలు అక్రమాలకు ఉన్నతాధి కారుల ఉదాసీన వైఖరి కారణమని బహి రంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఇంత తతంగం జరుగుతున్న ఉన్నతాధి కారుల నిమ్మకు నీరెత్తిరెట్లు వ్యవహరిం చడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. వారు నిద్రమత్తు కారణంగానే కార్యాలయ సిబ్బంది ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నాయి. సబ్ రిజిస్ట్రార్ చెప్పిందే వేదం తాను చెప్పిందే రేటుగా రిజిస్ట్రేషన్ లపై చార్జెస్ పీడిత తాడీత ప్రజలపై వేసి ప్రభుత్వానికి కట్టే పన్నుతో మాకేంటి? మాది మాకు కట్టాల్సిందే? ఇవ్వాల్సిందే అని ఆనాటి బ్రిటిషుల పాలన కొనసాగుతుందని పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సంబంధిత రిజిస్ట్రార్ పై తగు విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ ప్రజానీకం జిల్లా అధికారులను కోరుతున్నారు.ఇంత తంతు జరుగుతున్న జిల్లాలో జాడ లేని అవినీతి నిరోధక శాఖ అధికారులు విజిలెన్స్ అధికారులు కాని కన్నెత్తి చూడని పరిస్థితి కనపడుతుంది వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో కథనంతో ,(మన ప్రజాప్రతినిధి తెలుగు






## నులిపురుగులపై యుద్ధం... పిల్లల ఆరోగ్యం పై రక్షణ కవచం



జలుమూరు: ఫిబ్రవరి 17 (ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక) :జలుమూరు మండలం స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాల పరిధిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం విజయవంతమైనది. మండలంలోని 5726 మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మందును వేయాలని లక్ష్యంగా పెట్టుకొని మండలంలో ఉన్న ప్రతి గవర్నమెంట్ ప్రైవేట్ పాఠశాలలో మరియు కళాశాలలో విద్యార్థులకు నులిపురుగుల మాత్రలను వేయించామని జిల్లా అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ తాడేల.శ్రీకాంత్ మరియు ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మూల. సంధ్యారాణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ జె. సారిక,మరియు సిహెచ్ఓ ఎస్. పద్మావతి,హెల్త్ సూపర్వైజర్ చిన్నరాజులు, పీహెచ్ఎన్ పద్మావతి, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



నంగునూరు ఫిబ్రవరి 17 ప్రజా ప్రతినిధి :సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లి గ్రామంలో తొలి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి 72వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగింది సందర్భంగా నంగునూరు మండలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో నంగునూరు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు

## దొరికిన చెట్లు....



హుస్నాబాద్ ఫిబ్రవరి //మనప్రజాప్రతినిధి..17: చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో వస్తాదుల విజయ్ భూమిలో కనబడకుండా పోయిన చెట్లు ఇప్పుడు వెలుగులోకి వచ్చాయి గుట్ట లోపలికి ప్రదేశంలో జరిపినారు అసలు దీని వెనకాల ఎవరున్నారు భూ అక్రమాలకు పాల్పడుతున్నట్టు తెలుస్తుంది రైతు చెట్లను చూస్తూ అల్లాడిపోతున్నాడు గుండె తరుక్కుపోతుంది ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్ వాళ్ళ కనబడతలేదా? కరెంటు స్తంభాల గురించి ఇంత నిర్లక్ష్యమా అధికారులకు కూడా కనబడత లేదా ఈ రైతు యొక్క బాధ ఎందుకు ఇంత నిర్లక్ష్యం మా

## బాలవికాస ఆధ్వర్యంలో అనాథ పిల్లల జన్మదిన వేడుకలు



హుస్నాబాద్ ఫిబ్రవరి//మనప్రజాప్రతినిధి. 17:హుస్నాబాద్ పట్టణంలోని వైశ్య భవనంలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో బాలవికాస (అనాథ) పిల్లల జన్మదిన వేడుకలు నిర్వంహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి హాజరై మాట్లాడుతూ హుస్నాబాద్ ఏరియాలోని బాలవికాస సంస్థ పని చేసే గ్రామాల్లోని తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను బాలవికాన సంస్థ గత 30 సంవత్సరాల నుండి దాదాపు 1500 మంది వికాస పిల్లలను అక్కున చేర్చుకొని వారిని చదివిస్తూ బాగోగులు తెలుసుకుంటూ ప్రతి సంవత్సరం జన్మదిన వేడుకలు జరుపుతూ అండగా బాలవికాస సంస్థ నిలిచిందని అన్నారు. బాలవికాస రాష్ట్ర అధ్యక్షులు కేడం లింగమూర్తి బాలవికాస ద్వారా వాటర్ ప్లాంట్లు, ఎంతోమంది పిల్లలకు చదివిస్తున్నారని అన్నారు. బాలవికాస సంస్థ మహా అభివృద్ధి పథకం ప్రాజెక్ట్ కో ఆర్టినేటర్ జ్యోతి మాట్లాడుతూ బాలవికాస సంస్థ వ్యవస్థాపకురాలు బాలక్క ఎన్నో స్వచ్ఛంధ కార్యక్రమాలు చేస్తూ పేదప్రజలకు అండగా ఉంటుందని, రైతులకు సేంద్రీయ వ్యవసాయం, వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసి శుద్దితో త్రాగునీరు, పలు కార్యక్రమాల ద్వారా సేవలందించడం చాలా సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో మాలపల్లి సర్పంచ్ వెన్న స్వర్ణలత, కౌన్సిలర్లు పూదరి వరప్రసాద్, చెన్నబోయిన అనూష,సావుల మంజుల ,జేఏసీ నాయకులు గంపల శ్రీనివాస్, వెన్న రాజు, విద్యాసాగర్, బాలవికాస సంస్థ ఫీల్డ్ కో ఆర్డినేటర్స్ జ్యోతి, అమూల్య హుస్నాబాద్ ఆఫీస్ మేనేజర్ పిల్ల జ్యోతి, అలుమల్ల నిర్మల, తలపాక శ్రీమతి, వర్గన్నపేట, హసనపర్తి, బెజ్జంకి సెంటర్ల మేనేజర్లు రాణి, రమ, అన్న మేరీ, దాతలు, విలేజి లీడర్లు సుజాత ,వినీత ,గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మన ప్రజా ప్రతినిధి వార్తకు స్పందించిన దౌల్తాబాద్ ఏవో సాయికిరణ్



(మనప్రజాప్రతినిధి//ఫిబ్రవరి 17):సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలంలో పీఎం కిసాన్ పథకంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఏవో సాయికిరణ్ తెలిపారు.మండల కేంద్రంలోని సూరంపల్లి గ్రామానికి చెందిన బాధ్యుడు కేంబసరి మల్లేశం సమస్యపై మన ప్రజాప్రతినిధి ప్రచురించిన వార్తకు స్పందించిన ఆయన, ప్రతి రోజు ఒక గ్రామాన్ని ప్రత్యేకంగా సందర్శించి పీఎం కిసాన్ పథకంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని వెల్లడించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టి, ప్రతి గ్రామం నుంచి 20 నుంచి 30 మంది రైతులు పాల్గొనేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.అదేవిధంగా సర్పం చులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులను కలుపుకుని గ్రామ స్థాయిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పీఎం కిసాన్ పథకానికి అర్హులైన ప్రతి రైతు లబ్ది పొందేలా కృషి చేస్తామని తెలిపారు. రైతు వేదికలో జరిగిన సమావేశంలో ఈ విషయాలను వెల్లడించారు.రైతుల్లో పథకం పై అవగాహన పెంపొందించడంతో పాటు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.



మన ప్రజాప్రతినిధి దినపత్రిక

### పీఎం కిసాన్‌పై అవగాహన లోపం దౌల్తాబాద్ రైతుల ఆగ్రహం

(మనప్రజాప్రతినిధి ఫిబ్రవరి 08):దౌల్తాబాద్ మండలంలో పీఎం కిసాన్ పథకం అమలుపై సరైన అవగాహన లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు సమగ్రంగా సమాచారం ఇవ్వకపోవడంతో రైతులు ఎవరిని సంప్రదించాలో తెలియక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.రైతులు మాట్లాడుతూ పీఎం కిసాన్ పథకం వర్తించినప్పటికీ నమోదు, ధృవీకరణ, డబ్బులు జమ వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందక అయోమయం నెలకొన్నదన్నారు. పథకం ప్రయోజనాలు పొందడంలో ఆలస్యం జరుగుతోందని, కార్యాలయాలకు వెళ్లినా సరైన సమాధానం లభించడం లేదని వాపోయారు.మండల ఏవో సాయికిరణ్ సరైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించకపోవడం వల్ల పరిస్థితి ఇంతవరకు వచ్చిందని రైతులు ఆరోపించారు. ఈ సమస్యలతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. 18 రెవెన్యూ గ్రామాల నుండి సుమారు గ్రామానికి 20 నుంచి 30 మందికి పైగా రైతులు ఉన్నారు సుమారు 1000 నుండి 1500 మంది తీవ్రంగా నష్టపోతున్నారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి పీఎం కిసాన్ పథకం పై ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని, సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని రైతులు కోరుతున్నారు. సమస్య పరిష్కరించి పథకం లబ్ధి అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

-బాధ్యులు కెంబసారి మల్లేశం

epaper.manaprajaprathinidhi.com | 09 Feb, 2026 | Page: 3 | Clip ID: C-133779
For more details, visit epaper.manaprajaprathinidhi.com

## చక్రతీర్థ స్నానాలకు పటిష్ట పోలీసు బందోబస్తు..

### భక్తులకు అసౌకర్యం లేకుండా సమగ్ర ప్రణాళిక. తుది ఏర్పాట్లు పరిశీలిన. జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డిసమన్వయంతో విధులు నిర్వర్తించాలి జిల్లా ఎస్పీ



జలుమూరు:ఫిబ్రవరి 17 (ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక):శ్రీకాకుళం జిల్లాలో జలుమూరు మండలంలో బుధవారం జరగ నున్న శ్రీముఖలింగేశ్వర స్వామి దేవ స్థానం వారి చక్రతీర్థ స్నానాల సందర్భంగా జిల్లా పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసింది. సుమారు 1000 మంది అధికారులు, సిబ్బందితో ప్రశాంతంగా ఉత్సవం నిర్వహిం చేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేయబడింది అని జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి తెలిపారు.మంగళ వారం జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, శ్రీముఖలింగం ఆల యం, వంశధార నది మార్గం, స్నా నాలు జరిగే ప్రదేశాన్ని కాలినడక ద్వారా సందర్శించి తుది ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి బందోబస్తు విధుల్లో ఉన్న అధికారులకు పలు ముఖ్య సూచనలు చేశారు.చక్రతీర్థ స్నానాల రోజున స్వామివారి ఉత్సవ విగ్రహాలు వెళ్లే మార్గం, నదిలో స్నాన ఏర్పాట్లు, బారికేడ్ల నిర్మాణం, రూట్ మ్యాప్, పార్కింగ్ స్థలాలు, కంట్రోల్ రూమ్ తదితర అంశాలను ఎస్పీ గారు క్షుణ్ణంగా పరిశీలించారు. సుమారు రెండు కిలోమీటర్ల మేరకు ఇరువైపులా భారీ రోపు పార్టీలు ఏర్పాటు చేసి, భక్తుల రాకపోకలను క్రమబద్ధీకరించాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక సూచిక బోర్డులు ఏర్పాటు చేసి, ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.బుధవారం జరిగే చక్రతీర్థ స్నానాలకు లక్ష మందికి పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేస్తూ, ఆ మేరకు భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు ఎస్పీ వెల్లడించారు. ఇందుకోసం సుమారు వెయ్య మంది సివిల్, ఏ ఆర్,స్పెషల్ పార్టీ ఫోర్స్, రోప్ పార్టీ, లా & ఆర్డర్ , హోంగార్డ్ సిబ్బంది విధుల్లో పాల్గొంటారని తెలిపారు. పోలీసు, రెవెన్యూ మరియు ఆలయ అధికారులతో సమన్వయం చేసుకుని ప్రత్యేక కార్యాచరణ రూపొందించబడింది.ఉత్సవ విగ్రహాల ప్రయాణ మార్గమంతా సీ.సీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల పర్యవేక్షణలో ఉంచి, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. భక్తులు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో చక్రతీర్థ స్నానాలు నిర్వహించేందుకు సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఎస్పీ కోరారు.అనంతరం బందోబస్తు విధుల్లో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బందితో మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్రమబద్ధమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి భక్తులు స్వామి వారి స్నానాలు ఆచరించేలా అప్రమత్తంగా ఉంటూ అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని,విధి నిర్వహణ లపై జిల్లా ఎస్పీ పలు అంశాలపై దిశ నిర్దేశాలు చేశారు.ఈ పరిశీలనలో అదనపు ఎస్పీలు కె.వి. రమణ, పి. శ్రీనివాసరావు, సహాయ (ట్రైనీ) కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, ఆర్డీవో సాయి ప్రత్యూష, డీఎస్పీలు వివేకానంద, షేక్ షాహబాజ్ అహ్మద్, లక్ష్మణరావు, గోవిందరావు, శేషాద్రి తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ బెట్టింగ్ పై జిల్లా పోలీసుల ఉక్కుపాదం



ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా :తిరుపతి జిల్లాలో ఆన్లైన్ బెట్టింగ్ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతు న్నాయని, ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బారాయుడు ఐపిఎస్,ఇదివరకే స్పష్టమైన ఆదేశాలు జారిచేసి ఉన్నారు తెలిపారు.ఈ నేపథ్యంలో తిరుపతి పట్టణం బైరాగిపట్టెడ పద్మావతి పార్క్ సమీపంలో ఆన్లైన్ క్యాసినో మరియు క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ.7,48,000 నగదు, ఒక ల్యాప్‌టాప్, 04 మొబైల్ ఫోన్లు మరియు 04 పేటీఎం బాక్స్లు కోడ్ బాక్సులను స్వాధీనం చేసుకున్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, డీఎస్పీ ఎం.భక్తవత్సలం పర్యవేక్షణలో తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసులు, ఎస్ఐలు ఓ.రామస్వామి, జి.ప్రసాద్ మరియు క్రైమ్ సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టి ముద్దాయిలను అరెస్టు చేశారు. నిందితులు ఎస్ విన్ ఎక్స్చేంజ్ మరియు కింగ్ ఎక్స్చేంజ్ వంటి యాప్‌ల ద్వారా అమాయక ప్రజలను ఆకర్షించి క్యాసినో మరియు క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ కమిషన్ రూపంలో అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. గత సంవత్సరం నుండి ఈ కార్యకలాపాలు కొనసాగిస్తూ అనేక మంది ప్రజలు లక్షల రూపాయలు నష్టపోయినట్లు తెలిసింది. పరారీలో ఉన్న మరికొంతమంది నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.జిల్లా పోలీసులు హెచ్చరిస్తూ ఆన్లైన్ బెట్టింగ్ యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదకర అలవాటు అని పేర్కొంటూ ప్రజలు, ముఖ్యంగా యువత, క్రింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు:ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:- యాప్‌లు లేదా వెబ్‌సైట్లలో బెట్టింగ్, గేమింగ్ పేరుతో డబ్బులు పెట్టవద్దు ఇది పూర్తిగా మోసం.సోషల్ మీడియా, వాట్సాప్ ద్వారా వచ్చే “ఈజీ మనీ” లేదా “గుర్తింపు లేని బెట్టింగ్ లింకులు”ను నమ్మవద్దు.ర్ కోడ్‌లు లేదా వ్యక్తిగత అకౌంట్‌లకు బెట్టింగ్ కోసం డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయవద్దు.ఆన్లైన్ బెట్టింగ్ కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి.ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల మొబైల్ వినియోగాన్ని పర్యవేక్షిస్తూ, బెట్టింగ్ మరియు గ్యాంబ్లింగ్ ప్రమాదాల గురించి అవగాహన కల్పించాలి.ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహించే వారు మాత్రమే కాకుండా, అందులో పాల్గొనే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీస్ శాఖ హెచ్చరించింది.

## శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించకపోవడం బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేసిన గిరిజన అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భూక్యా వీరన్న నాయక్



హుస్నాబాద్ //మన ప్రజాప్రతినిధి:హుస్నాబాద్ నియోజకవర్గంలో శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించకపోవడం పట్ల రాష్ట్ర గిరిజన అభివృద్ధి సంఘం భూక్య వీరన్న నాయక్ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈనెల 15న చెయ్యవలసిన శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని చేపట్టకుండా మంత్రి మరియు అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల భూక్యా వీరన్న నాయక్ ఆసనం అస్సాం వ్యక్తం పరిచాడు ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక మంత్రి కళ్ళు తెరిచి జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని భూక్యా వీరన్న నాయక్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానిక మంత్రిని అడుగున అడ్డుకుంటామని హెచ్చరించారు. మంత్రి ఈ వారంలో సేవాలాల్ మహారాజ్ జయంతి చెయ్యకపోతే గిరిజన సంఘాలుగా ముందుండి నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ సందర్భంగా బంజారా నాయకులు విద్యార్థి సంఘ నాయకులు అందరూ ఈ ప్రకటనలో తెలిపారు.

# పండుగలను మత సామరస్యంతో జరుపుకోవాలి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ఇన్స్పెక్టర్ ఆర్. భాను ప్రకాష్ రంజాన్, ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం కమీషనర్ సునీల్ దత్ ఆదేశాను సారం, ఖమ్మం టౌన్ ఏసీపీ యస్వి. రమణమూర్తి పర్యవేక్షణలో మత సామరస్యాన్ని కాపాడటానికి పోలీసు స్టేషన్ ఆవరణలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూరం హవేలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలు రంజాన్ పండుగను, ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో మత సామరస్యంతో జరుపుకోవాలని ఖానాపూరం హవేలి ఇన్స్పెక్టర్ ఆర్. భాను ప్రకాష్ శాంతి కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారుపండుగ వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రార్ధనల సమయంలో,శివాజీ జయంతి ఉత్సవాలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు సహకరించాలని కమిటీ సభ్యులను, మత పెద్దలను కోరారు.శాంతి నెలకొల్పే విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైతే శాంతిభద్రతలు సక్రమంగా ఉంటాయో అభివృద్ధి పథంలో ముందుంటామన్నారు. పండుగ వేడుకలు ప్రశాంతంగా సాగేందుకు ప్రజలు సమన్వయంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.అన్ని ఏరియాలకు బందోబస్తు పెట్రోలింగ్ టిమ్స్ లు ఏర్పాటు చేశామని తెలిపారు ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో డైల్ 100 కి కాల్ చేయ్యాలి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు డి. శ్రావణ్ కుమార్, కే. మధుబాబు, ఎ ఎస్సై జ్యోతి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ట్రాక్టర్ ట్రక్కులు దొంగిలించిన వ్యక్తి రిమాండ్ కు తరలింపు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:చింతకాని పోలీస్ స్టేషన్ ఖమ్మం..చింతకాని మండలంలో గత ఏడాది ఆగస్టు నెలలో ప్రొద్దుటూరు గ్రామంలో ఇంటిముందు రోడ్డుపై పెట్టిన రెండు ట్రాక్టర్ ట్రక్కులను, కొనిజెర్ల మండలం,పెద్ద మునగాల గ్రామానికి చెందిన మరొక ట్రాక్టర్ ట్రక్కును మొత్తం మూడు ట్రాక్టర్ ట్రక్కులను రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని చింతకాని,కొనిజెర్ల పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు అయినట్లు చింతకాని ఎస్సై వీరేందర్ తెలిపారు. కేసు విచారణ జరిపిన పోలీసులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్ టి ఆర్ జిల్లా వత్సవాయి మండలం, దబ్బాకుపల్లి గ్రామానికి చెందిన చింతల నరేంద్ర గా మరియు అదే గ్రామానికి చెందిన మువ్వల ఉదయ్ కిరణ్ గా గుర్తించామని తెలిపారు. గతంలో చింతల నరేంద్ర అనే నిందుతుడి నుండి ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్ ట్రక్కులను పోలీసు రికవరీ చేసినట్లు తెలిపారు. మంగళవారం రోజు కొనిజెర్ల మండలం,పెద్ద మునగాల గ్రామానికి చెందిన మరొక ట్రాక్టర్ ట్రక్కును మువ్వల ఉదయ్ కిరణ్ మంగళవారం రోజు ఉదయం నామవరం క్రాస్ రోడ్డు నందు వాహనాల తనిఖీలలో పోలీసుకి దొరికగా ట్రక్కును రికవరీ చేసి ముద్దాయిని రిమాండ్ నిమిత్తం ఖమ్మం కోర్టుకు తరలించడం జరిగిందని తెలిపారు. ఇట్టి మూడు ట్రక్కుల విలువ 690000/-ఆరు లక్షల తొంబై వేల రూపాయలు ఉంటుందని అన్నారు. ట్రాక్టర్ ట్రక్కుల దొంగలను పట్టుకొని రికవరి చేసిన ఎస్సై వీరేందర్ ని మరియు సిబ్బందిని వైరా సిఐ వై వీ ప్రసాద్, వైరా ఎసిపి ఎస్.సారంగపాణి అభినందించారు

# జవహర్ నగర్ లో ఘనంగా కెసిఆర్ గారి 72వ జన్మదిన వేడుకలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి అని కీసర సర్కిల్ పరిధిలోని జవహర్ నగర్ లో గులాబీ శ్రేణులు పండుగ వాతావరణంలో సంబరాలు నిర్వహిం చుకున్నారు జవహర్ నగర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్ మరియు మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో జవహర్ నగర్ బాలాజీ నగర్ చౌరస్తాలో డా,, బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి కెసిఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ కార్పొరేటర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉద్యమకారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమ నేత మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక వికారాబాద్ జిల్లా: రోగులకు పండ్ల దోమ మండల్ టిఆర్ఎస్ నాయకులు గెలిచినా ఓడినాపదవుల్లో ఉన్నాలే కున్నాతెలంగాణ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిన మహా నాయకుడు కేసీఆర్ రాష్ట్రం లేనప్పుడు కలలు కంటూ,కలలు నెరవేరుతాయా అనే అను మానాల మధ్య,ఒంటరిగా పోరాడిన ధీరుడు ప్రజల స్వాభి మానాన్ని మేల్కొలిపిన యోధుడుతెలంగాణ ఉద్యమం కేవలం ఒక రాజకీయ పోరాటం కాదు,అది ఒక తరాల త్యాగం,ఆ త్యాగానికి స్వరం ఇచ్చిన నాయకుడు కేసీఆర్ ఆయన నడిచిన ప్రతి అడుగు ప్రజల కన్నీళ్లను చూసి తీసుకున్న నిర్ణయం. అధికారంలో ఉన్న ప్పుడురైతుకు నీళ్లు,పేదకు ఇల్లు, అమ్మాయి కిభరోసా,తెలంగాణకు గుర్తింపు ఇచ్చిన నాయకత్వం ఆయనది.అధికారం లేకపోయినాప్రజల మనసుల్లో ఉన్న స్థానంఎవ్వరూ తీసుకోలేరఅదే నిజమైన నాయకత్వానికి నిదర్శనంగులాబీ జెండా కిందలక్షల మందికి ఆశ నింపినగులాబీ దళపతికిమంగళవారం రోజు జన్మదినం సందర్భంగా మీ ఆరోగ్యం మరింత మెరుగ్గా ఉండాలని,మీ ధైర్యం, మీ దూరదృష్టితెలంగాణకు ఇంకా మార్గదర్శకంగా ఉండాలనిమనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడికిహృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

# కేసీఆర్ గారు నిండు నూరేళ్లు వర్ధిల్లాలి...



-మండల యువజన అధ్యక్షులు నర్రా రాజేందర్

(మన ప్రజాప్రతినిధి ఫిబ్రవరి 17): ఈ రోజు దొమ్మాట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అనేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి గౌ,,కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు నర్రా రాజేందర్,గ్రామ సర్పంచ్ దేవిగారి అంజయ్య గారి ఆధ్వర్యం లో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల పదవ తరగతి విద్యార్థు లకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్స్ బహుమానంగా అందచేశారు వారు మాట్లడుతూ తెలంగాణ రైతు బాంధవుడు, కారణ జన్ముడు,జాతి పిత కేసీఆర్ గారు అన్నారు ఎన్నో ఉద్యమాలు చేసి రాష్టాన్ని సాధించి పదేళ్ళు ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధి దేశానికి సూచికగా తీర్చిదిద్దారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు సల్ల స్వామి,రాజు, శేఖర్, ప్రశాంత్, సురేష్,విజయ్ బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# నికిత కు, మొబైల్ ఫోన్ అందించిన ఎన్ సి గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ వీర కృష్ణ తేజ

## తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి కమిటీ ఆధ్వర్యంలో



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :జిహెచ్ఎంసి, కీసర సర్కిల్ జవహర్ నగర్ తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ గుత్తికొండ మరియు రాష్ట్ర జనరల్ సెక్రటరీ మెరుగు శివకృష్ణ ఆధ్వర్యంలో జవహర్ నగర్ సిపిఐ కాలనీలో నివసిస్తున్న నిరుపేద దివ్యాంగురాలు నికితకు మొబైల్ ఫోన్ అందించిన ఎన్ సి గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ వీర కృష్ణ తేజ ,లక్ష్మి. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ సహాయం అందజేశారు. సమాజ సేవకురాలు ఎన్ సి గ్రూప్ లక్ష్మి తన మనవడు దత్విక్ చారి జన్మదిన సందర్భంగా అందజేశారు. లక్ష్మి అక్క గత కొన్ని సంవత్సరాలుగా వివిధ రంగాల్లో ఉన్న నిరుపేదలు, వృద్ధులు, దివ్యాంగులు మరియు ఆపదలో ఉన్న కుటుంబాలకు సహాయం చేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్ సి గ్రూప్ లక్ష్మి మాట్లాడుతూ, సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన దివ్యాంగులకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి గ్రూప్ ఆఫ్ కంపెనీ కమిటీ మెంబర్స్ జగన్ ప్రశాంత్, శ్రీనివాస్ ,వెంకటేశ్వర్లు, స్థానిక సీనియర్ జర్నలిస్టులు బలగం సీఈవో చింతల విజయ్ దుర్గం స్వామి, రఘు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సహకారానికి దివ్యాంగుల అందరి తరఫున కృతజ్ఞతలు తెలియజే శారు మెరుగు శివకృష్ణ

# మహిళా హత్య కేసులో నిందితుడికి జీవితఖైదు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక వికారాబాద్ జిల్లా: వికారాబాద్ కోర్టు సంచలన తీర్పు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపిఎస్వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దారుణ హత్య మరియు అత్యాచారం కేసులో నిందితుడికి జీవితఖైదు విధిస్తూ వికారాబాద్ ఒకటవ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు మంగళవారం చారిత్రాత్మక తీర్పు వెల్లడించింది.ఈ కేసు వివరాలను జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా,ఐపిఎస్ వెల్లడిస్తూ, నేరస్థులకు కఠిన శిక్షలు పడేలా చేయడంలో జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేశారు
2024 సం,లో వికారాబాద్ పోలీస్ స్టేషన్పరిధిలోని పులుమామిడి గ్రామశివారులో ఒక గుర్తు తెలియనిమహిళ మృతదేహం లభ్యం కాగా, తిమ్మాపురం మాధవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదుమేరకు అప్పటి వికారాబాద్ టౌన్ ఎస్సై అనిత క్రైమ్ నంబర్ 30/2024 కింద ఐపిసి సెక్షన్లు 302, 376, 379, 404, 201 కింద కేసు నమోదు చేశారు దర్యాప్తు చేపట్టిన పోలీస్ అధికారులు భాదితురాలు చేవెళ్ళ గ్రామానికి చెందిన ఎర్రోల్ల అనుసుజాగా గుర్తించినారు మరియు టెక్నికల్,శాస్త్రీయ ఆధారాలతో నిందితుడు వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చెందిన వ్యక్తి...

# మల్లెపల్లి ప్రబాకర్, సంపంగి పద్మ, నకిరకంటి చిట్టిబాబు లను పార్టీ నుండి బహిష్కరణ

## పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:మూడు సంవత్సరాల కిందట సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీలో విలీనమైన క్రాంతి పార్టీకి చెందిన మల్లెపల్లి ప్రబాకర్, పార్టీ కార్యదర్శిగా ఉంటూ పార్టీ రాజకీయ, నిర్మాణ వ్యతిరేక పనివిధానానికి పాటుపడుతున్న క్రమంలో సోమవారం రోజు పార్టీ నుండి, పార్టీ భాధ్యతల నుండి తొలగించడం జరిగిందని పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి మంగళవారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో వెల్లడించారు. పార్టీలో ప్రబాకర్ అరాచక చర్యలకు వంతపాడుతున్న పిఓడబ్ల్యూ(విముక్తి) జాతీయ కన్వీనర్ సంపంగి పద్మలతో పాటు తెలంగాణ రైతుకూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు లను చంద్రపుల్లారెడ్డి పార్టీ, ప్రజా సంఘాల నుండి భహిష్కరణకు గురిచేస్తున్నామని ప్రకటించారు. పార్టీ శ్రేణులు, ఇలాంటి రాజ్యం ఏర్పాటు చేసిన విప్లవ వ్యతిరేక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. వీరు చేసే తప్పుడు ప్రకటనలను, ప్రచారాలను నమ్మరాదని కోరారు. ఇటీవల సిరిసిల్ల పోలీసులు అరెస్టుచేసిన నకిలీ నక్సలైట్ల ఘటన నేపథ్యంలో తీవ్రంగా బెంబేలెత్తిపోయి, చివరికి అందరికి అందరు అధికార, ప్రతిపక్ష కాంగ్రెస్, బీ.ఆర్.ఎస్. పార్టీలలోకి వెళ్ళడానికి సిద్దపడ్డారని అన్నారు. ఇలాంటి నేడు అసలైన చంద్రపుల్లారెడ్డి పార్టీ వారసులుగా చెప్పుకొంటూ, నిజమాబాద్, అదిలాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట తధితర ప్రాంతాల్లో పార్టీ పేరుచెప్పి అక్రమ దందాలు, ఆర్థిక వసూళ్లకు పాల్పపడ్డారని ఆరోపించారు. ఇలాంటి విప్లవ ప్రతిఘాత శక్తులు పనిగట్టుకుని చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని హితువు చెప్పారు. లేనియెడల విప్లవ ప్రజానీకమే తగిన బుద్ధి చెప్పుతారని ఈసందర్భంగా హెచ్చరించారు. పార్టీ, ప్రజాసంఘాలకు చెందిన శ్రేణులు అన్నిరకాల దిగజారి చేస్తున్న ఇలాంటి చౌకబారు, నీతిబాహ్య ప్రచారాలను ఎప్పటికప్పుడు ముక్త కంఠంతో ఖండించాలని సూచించారు.

# తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ గారి 72వ జన్మదిన వేడుకలు



మనప్రజాప్రతినిధితెలుగు దినపత్రిక మేడ్చల్ ఉప్పల్:తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా మల్లాపూర్ , శక్తి సాయి నగర్ డివిజన్ పరిధిలోని ఎలిఫెంట్ సర్కిల్ వద్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మన ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.బీఆర్ఎస్ పార్టీ బి ఆర్ టి యు కార్మిక నాయకులు చిగుళ్ల శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో,మల్లాపూర్ , శక్తి సాయి నగర్ డివిజన్ పరిధిలోని డ్రైవర్లకు రూ.5 లక్షల ప్రమాద భీమా పత్రాల పంపిణీ, అలాగే కేక్ కటింగ్ మరియు మొక్కలు నాటే కార్యక్రమం అలాగే వాసు ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అన్నప్రసాదము




మన ప్రజా ప్రతి నిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట:మాఘ అమావాస్య పురస్కరించుకొని చేగుంట పట్టణ కేంద్రం లోని వాసవి కన్యకా పరమేశ్వరి మాత దేవాలయంలో అన్నప్రసాదకార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి మాత అనుగ్రహంతో ప్రతి అమావాస్య సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాద కార్యక్తమాన్నినిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తొడుపునూరి నగేష్ పేర్కొన్నారు. అనంతరం వాసుదేవా చారి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి అన్న ప్రసాదన్ని నైవేద్యాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, రాజేశ్వర్ సార్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు హనుమయ్య,బాలేశం, మాజీ ఎంపిటిసి వెంకటలక్ష్మిరమురాములు. అయిత పరంజో్ంతి. సొసెటీ డెరెకర్ బచూా రమేప్ తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట లో కేసీఆర్ జన్మదిన వేడుకలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట చేగుంట మండల కేంద్రం లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గాంధీ చౌరస్తా వద్ద మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంపిణి చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర అపూర్వమని అయన నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, మంచిగట్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు మొహమ్మద్ అలీ, రహీముద్దీన్, సోమా సత్యనారాయణ, కుర్ర లక్ష్మీనారాయణ. జనరల్ సింగ్. కోయల్కర్ రాజేష్. మండల యూత్ అధ్యక్షులు అన్నం రవి. వంశీ, సోమా వెంకటేష్,వివిధ గ్రామాల సర్పంచ్ లు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణాకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్లు సీజ్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంజిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు.. అక్రమ రవాణాకు అడ్డుకట్ట ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లను సీజ్చేసి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు ఇసుక తోలకాలు చేస్తే సీజ్ చెయ్యడంతో పాటు సంబంధిత లారీ యాజమాన్యం, ఏజెంట్లపై, డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మంగళ వారం తెల్లవారు జామున ఆంధ్ర నుండి సత్తుపల్లి ప్రాంతానికి అక్రమంగా తరలిస్తుండగా సత్తుపల్లి మండలం గంగారం సెంటర్ చెక్ పోస్ట్ వద్ద ఇసుక టిప్పర్, ట్రాక్టర్ ను సత్తుపల్లి పోలీసులు స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు .ఆంధ్రప్రదేశ్ కంచికచర్ల మండలం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఎపి 39 డబ్ల్యూ జీ 5777ఎపి 39 డబ్ల్యూ ఎఫ్ 1888 నంబర్ గల రెండు లారీలను ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామ శివారులో స్థానిక తల్లాడ ఎస్సై కు వచ్చిన సమాచారం మేరకు రెండు ఇసుక టిప్పర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. అదేవిదంగా మంగళవారం రోజు తెల్లవారుజామున లారీ నెంబర్ ఏపీ 39 డబ్ల్యూ పి 2998 గల ఇసుక టిప్పర్ ఆంధ్రప్రదేశ్ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా వేంసూరు మండలంలో వెంకటాపురం గ్రామంలోకి ప్రవేశించగా సత్తుపల్లి బ్రేక్ ఇన్స్పెక్టర్, స్థానిక పోలీసులు లారీని ఆపి వేంసూరు పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మల్కాపురం నుండి అక్రమంగా తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్ ను బాణాపురం గ్రామం దగ్గర పట్టుకొని ముదిగొండ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

# ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు




మన ప్రజాప్రతినిధి/మనకొండూరు:ఇల్లంతకుంట మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల శాఖ పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధకులు,రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకల కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిద్ధం వేణు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ఉద్యమం,చూపిన పట్టుదల, నాయకత్వం రాష్ట్ర రాజకీయ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు,రైతు సంక్షేమం మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఆయన తీసుకున్న నిర్ణయాలు ప్రజల జీవితాలలో కీలక మార్పులు తీసుకొచ్చాయని అన్నారు.అధికారం ఎవరికీ శాశ్వతం కాదని,అధికారంలో ఉన్నామని దౌర్జన్యాలు చేస్తామంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రచారం చేయలేదని,కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రచారం నిర్వహించిన, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడిన చెప్పుకోదగ్గ ఫలితాలు కాంగ్రెస్ పార్టీ సాధించలేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి,సీనియర్ నాయకులు చెరుకుపల్లి రాజిరెడ్డి, గొడగు తిరుపతి,ఉడతలు వెంకన్న,కే వి న్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పండుగలను మత సామరస్యంతో జరుపుకోవాలి సత్తుపల్లి ఇన్స్పెక్టర్



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:సత్తుపల్లి పోలీస్ స్టేషన్ ఖమ్మం రంజాన్ పండుగను, ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో మత సామరస్యంతో జరుపుకోవాలని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీ హరి శాంతి కమిటీ సభ్యులకు పిలుపునిచ్చారు. రంజాన్, ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాల సందర్భంగా కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ పర్యవేక్షణలో మత సామరస్యాన్ని కాపాడటానికి పోలీసు స్టేషన్ ఆవరణలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.పండుగ వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రార్థనల సమయంలో,శివాజీ జయంతి ఉత్సవాలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులకు సహకరించాలని కమిటీ సభ్యులను, మత పెద్దలను కోరారు. శాంతి నెలకొల్పే విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైతే శాంతిభద్రతలు సక్రమంగా ఉంటాయో అభివృద్ధి పథంలో ముందుంటామన్నారు. పండుగ వేడుకలు ప్రశాంతంగా సాగేందుకు ప్రజలు సమన్వయంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్......



ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా :జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మొదటి విడత అల్బెండాజోల్ మాత్రల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ : డా ఎస్. వెంకటేశ్వర్ తిరుపతి, ఫిబ్రవరి 17 :జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులిపురుగుల నివారణ చర్యల్లో భాగంగా 400 మి.గ్రా అల్బెండాజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల ఆరోగ్య పరిరక్షణలో నులి పురుగుల నివారణ అత్యంత కీలకమని తెలిపారు. నులిపురుగుల వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగింపు వంటి సమస్యలు తలెత్తే అవకాశమున్నందున ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రాముఖ్యతతో తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలు, కళాశాలలు, ఆంగన్వాడీ కేంద్రాలలో పంపిణి చేసి విద్యార్థులకు అల్బెండాజోల్ మాత్రలపై విస్తృతంగా అవగాహనా కల్పించాలన్నారు. జిల్లాలోని అర్హత గల పిల్లలందరికీ ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఐసీడీఎస్ విభాగాల సమన్వయంతో మాత్రలను పంపిణీ చేయాలని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్య సిబ్బంది సూచనల మేరకు మాత్రలను తీసుకోవాలని, పరిశుభ్రత పాటించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి అలవాట్లు అలవరచుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు 400 మి.గ్రా అల్బెండాజోల్ మాత్రలను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఫిబ్రవరి 2026లో నిర్వహిస్తున్న ఈ మొదటి విడతలో తిరుపతి జిల్లాలో మొత్తం 4,97,311 మంది పిల్లలకు అల్బెండాజోల్ మాత్రలను వేయనున్నట్లు తెలిపారు. నేడు గైర్హాజరైన లేదా అనారోగ్యంతో ఉన్న పిల్లలకు 24 ఫిబ్రవరి 2026 న మాప్-అప్ దినంగా అల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బాలకృష్ణ నాయక్, రాష్ట్ర పరిశీలకులు ఏ పి ఎస్ ఏ సి ఎస్ జె డి డా ప్రస్సన్న, రాష్ట్ర నాణ్యత పరిశీలకులు జ్యోతి, ఆర్ బి ఎస్ కె పి ఓ రెడ్డి ప్రసాద్ వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# "మన గ్రామం మన బాధ్యత"




పోలాకి: ఫిబ్రవరి 17 (ప్రజాప్రతినిధి తెలుగుదినపత్రిక ప్రతినిధి):"స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలాకి మండలం, కుసుమపోలవలస పంచాయతీ ,చల్లబంద గ్రామంలో పొడి చెత్త సేకరణకు ప్రత్యేకంగా "స్వచ్ఛ రథం"ను నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన ప్రారంభించారు.ఈ సందర్భంగా బగ్గు అర్చన మాట్లాడు తూ.... మండలంలోని అన్ని గ్రామ పంచా యతీలకు ప్రతీ వారం నిర్ణీత షెడ్యూల్ ప్రకారం స్వచ్ఛ రథం చేరుకుంటుందని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడపడితే అక్కడ పొడి చెత్త వేయ కుండా, ప్రతి ఇంటి వద్ద ఉన్న ప్లాస్టిక్, కాగితం, లోహాలు వంటి పొడి వ్యర్థాలను స్వచ్ఛ రథానికి అందజేయాలని ఆమె గ్రామ ప్రజలను కోరారు. స్వచ్ఛ రథం ద్వారా సేకరించిన చెత్తకు అనుగుణంగా ప్రోత్సాహక వస్తువులు అందజేయబడతాయని తెలిపారు.గ్రామ పంచాయతీలు పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని ఆమె స్పష్టం చేశారు. ప్రతి గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. "మన గ్రామం మన బాధ్యత" అనే భావంతో ప్రతి కుటుంబం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు ,పోలాకి పిఎసిఎస్ ఛైర్మన్ భైరి భాస్కరరావు , సర్పంచ్ తర్ర లక్ష్మినారాయణ ,మాజీ సర్పంచ్ చిట్టి సింహాచలం , తెలుగు యువత అధ్యక్షులు పైల రాజేంద్ర నాయుడు,భైరి అచ్చెన్నాయుడు,కూన రాంబాబు , ఎంపీడీవో ,ఈవోపీఆర్డి మరియు సచివాలయం సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.